

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

17 వ వసంతంలోకి


మెదక్ సంగారెడ్డి సిద్దిపేట

ఆదివారం 2 జూన్ 2024 పేజీలు 8


## ఇంటింటికి డిసిసిబి
# బ్యాంకు సేవలు

ఎంపీపీ జంగం శ్రీనివాస్ బ్యాంకు మేనేజర్ కలీముద్దీన్



వివరాలు 4లో

## మురికి కాల్వాలో...
# శిశువు లభ్యం

కుడి కుంట కాలువలో శిశువు లభ్యం



వివరాలు 8లో

## పుస్తక వితరణ కార్యక్రమంలో...
# ఎమ్మెల్యే...



నారాయణఖేడ్ సూర్య మేజర్ న్యూస్ : నారాయణఖేడ్ నియోజకవర్గం పట్టణంలోని గ్రంధాలయంలో సర్వోదయా గ్రామ సేవ అభియాన్ సంస్థ ఆధ్వర్యంలో సంస్థ సభ్యులు నిర్వహించిన పుస్తక వితరణ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవ రెడ్డి పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోటీ పరీక్షలకు చాలా మంది విద్యార్థులు ప్రిపేర్ అవుతున్నారని కానీ కొంత మంది బీద మరియు మధ్య తరగతి విద్యార్థులకు పరీక్ష పుస్తకాలు కొనే స్థితిలో ఉన్నారని మరియు వలకి ప్రిపేర్ అవడానికి సానుకూల వాతావరణం లేకపోవడం ఈ రెండు ప్రధాన సమస్యలని అన్నారు ఈ రెండు సమస్యలలో ఒకటైన పోటి పరీక్ష పుస్తకాలను ఉచితంగా గ్రంధాలయనికి డొనేట్ చేస్తున్న సర్వోదయా గ్రామ సేవ అభియాన్ సంస్థ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియచేస్తున్నాని తెలిపారు మరియు రెండో సమస్య అయిన ప్రశాంత వాతావరణాన్ని కలగచేస్తున్న గ్రంధాలయ అధికారులకు కూడా ధన్యవాదాలు తెలిపారు అలాగే నేను ఒకసారి చెప్పిన మాట మీద నా స్నేహితుడు మున్సిపల్ వైస్ చైర్మన్ శంకర్ గ్రంధాలయంలో వైఫై తో పాటు కంప్యూటర్ ఇచ్చినందుకు చాలా సంతోషంగా ఉందని అన్నారు ఇక్కడ చదువు కునే విద్యార్థులు వచ్చే పోటీ పరీక్షల్లో బాగా రాసి మీ తల్లి తండ్రులకి మరియు నియోజకవర్గానికి మంచి పేరుని తేవాలని అన్నారు అనంతరం గ్రంధాలయంలో చదువుతున్న విద్యార్థులు గ్రంధాలయంలో మంచి సదుపాయాలను కలిగించి మమ్మల్ని తమ బిడ్డలుగ భావించి మాతో ఉన్నందుకు శాసన సభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవ రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు కార్యక్రమంలో సంఘ సభ్యులు నియోజకవర్గ ముదిరాజ్ సంఘం అధ్యక్షులు శంకర్ మాజీ సర్పంచ్ గుండె రావు పాటిల్ కిషన్ నాయక్ ప్రజా ప్రతినిధులు కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# రైతులకు అవసరమైన...
# ఎరువులు విత్తనాలు అందుబాటులో ఉండాలి

నార్సింగ్ మండల కేంద్రంలోని పలు ఫర్టిలైజర్ దుకాణాల్లో ఆకస్మిక తనిఖీ

## –జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి ; జిల్లాలోని రైతులకు అవసరమైన ఎరువులు, విత్తనాలు సకాలంలో అందుబాటులో ఉంచాలని కలెక్టర్ రాహుల్ రాజ్ సంబంధిత విత్తన, ఎరువుల దుకాణ దారులు, వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. నేడు నార్సింగ్ మండలం జిలుగు విత్తన పంపిణీ కార్యక్రమాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్. ఈరోజు నార్సింగి మండలంలో పచ్చిరొట్ట పంటలైనటువంటి జీలుగా విత్తన పంపిణీ కార్యక్రమాన్ని పరిశీలించడం జరిగింది.నార్సింగ్ మండలంలో ఇప్పటివరకు 170 క్వింటాళ్ల జీలగ విత్తనాలకు 169.80 జీలుగా విత్తనాలు రావడం జరిగింది పెద్ద జనుము 60 క్వింటాలకు గాను 60 క్వింటాళ్ల విత్తనాలు పంపిణీ జరిగింది పచ్చిరొట్ట ఎరువులు అయినటువంటి జీలుగా జనుము విత్తనాలను నేలలో వేసి 40 రోజులపాటు పెంచి భూమిలో కలియ దున్నినట్లయితే భూమిలో సేంద్రియ కార్బన పదార్థం పెరుగుతుంది అదేవిధంగా భూమికి మేలు చేసేటువంటి సూక్ష్మజీవుల వృద్ధి మరియు వానపాముల సంతతి పెరగడం వల్ల పంట యొక్క దిగుబడి పెరుగుతుంది.భూమి యొక్క భౌతిక స్థితి మరియు రసాయన స్థితిలో మార్పు వల్ల పంట యొక్క వేర్ల పెరుగుదల సులువుగా ఉండటం వల్ల పంటల దిగుబడి పెరుగుతుంది మరియు నేల యొక్క ఉదజని స్థిరీకరిస్తుంది మరియు నేలలో తేమను నిలుపుకునే శక్తి పెరగడం ద్వారా పంట కాలంలో నీటి వినియోగం తగ్గుతుంది ఇందులో భాగంగా వ్యవసాయ శాఖ ద్వారా 60 శాతం సబ్సిడీపై జీలుగా మరియు జన్మ విత్తనాలను తెలంగాణ విత్తనాభివృద్ధి సంస్థ మరియు నేషనల్ సీడ్ కార్పొరేషన్ ద్వారా జిల్లా వ్యాప్తంగా 6400 క్వింటాళ్లకు గాను 4956 క్వింటాళ్ల జీలుగా మరియు జనుము విత్తనాలను జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాలకు ప్రాథమిక సహకార సంఘం మరియు అగ్రో రైతు సేవ కేంద్రాలు డిసిఎంఎస్ కేంద్రాల ద్వారా రైతులకు అందుబాటులో తీయడం జరిగింది జిల్లా వ్యాప్తంగా సుమారుగా 80% పచ్చిరొట్ట విత్తనాల పంపిణీ పూర్తయింది మిగిలిన 20 శాతం విత్తనాల పంపిణీ కూడా త్వరలోనే చేయడం జరుగుతుంది రైతులకు కావాల్సిన జీలుగా జనుము విత్తనాలను తెప్పించే ప్రయత్నం చేయడం జరుగుతుంది

వివరాలు 8లో

# హోమ్స్ టెక్ ఇంటీరియర్ డిజైన్ ముగింపు ఉత్సవం



హైదరాబాద్ మేజర్ న్యూస్ : హోమ్స్ టెక్ హోమ్స్ టెక్ తన వార్షిక ఇంటీరియర్ డిజైన్ ఈవెంట్, 2024ను విజయవంతంగా ముగించింది. విద్యా ర్థుల సృూఎజనాత్మకత అతిథులు మరియు న్యాయ మూర్తులను ఆశ్చర్యపరిచింది. ఇంటీరియర్ డిజైన్లో పొందుపరచబడిన భారతీయ వారసత్వ సంపదను చూసేందుకు డిజైన్ ఔత్సాహికుల సమావేశానికి అతిపెద్ద ఇంటీరియర్ డిజైన్ ఈవెంట్.మాదాపూర్ ఎన్ కన్వెన్షన్లో ఈవెంట్. కార్యక్రమం జూన్ 1వ తేదీన జరిగింది. సుమారు 200+ వర్ధమాన డిజైనర్లు వారి వ్యక్తిత్వం మరియు సృూఎజనాత్మక ఆలోచనలను ప్రదర్శించడానికి 70+ అద్భుతమైన డిజైన్లు మరియు స్వాగతించే సెటప్లను సృూ ఎష్టించారు. క్రియేషన్స్లో ఆధునిక సౌలభ్యంతో సంప్రదా యం యొక్క టచ్ ఉంది. టాప్ 10 భార తీయ డిజైనర్లలో ఒకరిగా ఫోర్బ్స్ జాబితా చేసిన షబ్నమ్ గుప్తా మార్గదర్శకత్వంలో విద్యా ర్థులు పరిపూర్ణతను సాధిం చారు. అజితా రెడ్డి పేర్కొన్న ట్లుగా, ఈరోజు ఈవెంట్ నిజానికి 200+ ఔత్సాహిక ఇంటీరియర్ డిజైనర్లు మరియు వారి సృూఎజనాత్మకత యొక్క వేడుక. విద్యార్థులు తమ ప్రతిభను బహిర్గతం చేయడానికి మరియు ప్రదర్శించడానికి ఒక విద్యార్థులను అగ్ర బ్రాండ్లతో ఉంచడం ద్వారా మరియు 8000+ వ్యవస్థాపకులను ప్రారంభి ంచడం ద్వారా ఇది వారసత్వాన్ని సృూఎష్టించింది. నీతా లుల్లా, షబ్నం గుప్తా, అవినాష్ గోవారికర్ మరియు కైలాష్ నాయక్ వంటి ప్రముఖ సలహాదారులతో, హోమ్టెక్ విద్యార్థులు పరిశ్రమ లెజెండ్ల నుండి నేర్చుకునేలా చేస్తుంది. హోమ్స్ టెక్ యొక్క పూర్వ విద్యార్థుల 36,000+ విజయ



వేదికగా పనిచేసింది. హోమ్టెక్ విద్యార్థు లకు పరిశ్రమ నిపుణులతో నెట్వర్క్ చేయ డానికి డైనమిక్ ప్లాట్ఫారమ్ను కూడా అందిం చింది. సెలబ్రిటీ మెంటార్ల మార్గదర్శకత్వంలో వారిని పరిశ్రమకు సిద్ధంగా ఉండేలా చేయడం మరియు రాణించేలా చేయడం ఈ ఈవెంట్ లక్ష్యం. ఇక హోమ్స్ టెక్ గురించి సృూఎజనాత్మక విద్యా రంగంలో 30+ సంవత్సరాలుగా ఉంది. ఫ్యాషన్ డిజైన్, ఇంటీరియర్ డిజైన్, ఫోటోగ్రఫీ, గ్రాఫిక్ డిజైన్ మరియు మరెన్నో పోటీ పారిశ్రామిక రంగాలలో 26,000+ వంతమైన మరియు సృూఎజనాత్మక నిపుణుల పోర్ట్ఫోలియో సంస్థ యొక్క శ్రేష్ఠతను వివరిస్తుంది. హోమ్టెక్లో, పరిశ్రమ నిపుణులు మరియు అధ్యాపకుల పూర్తి మద్దతుతో విద్యార్థులు తమ అధ్యయనాన్ని అన్వేషించడానికి మరియు నేర్చుకోవడానికి స్వేచ్ఛను కలిగి ఉంటారు. వృూ ఎత్తిపరమైన ప్రపంచం యొక్క ఎప్పటికప్పుడు మారుతున్న డిమాండ్లను తీర్చగల అటువంటి ఆప్టిట్యూడ్ మరియు నైపుణ్యాలను పెంపొం దించడానికి వారు శిక్షణ పొందుతారు.

# గీతమ్ డిజిటల్ పరీక్షల అమలుపై కార్యశాల





హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, హైదరాబాద్ లో జూన్ 1 నుండి డిజిటల్ హాజరు విధానం, డిజిటల్ పరీక్షల అమలుపై ఒకరోజు కార్యశాలను నిర్వహించారు. పరీక్షల ప్రక్రియలో పాత పద్ధతులను ఆధునీకరించడం,మానవ ప్రమేయాన్ని తగ్గించడం ,విద్యార్థుల దుష్ప్రవర్తనను అరికట్టడం లక్ష్యంగా దీనిని ఏర్పాటు చేశారు. ఈ కార్యశాలకు ముఖ్య అతిథిగా బెంగళూరు అదనపు ఉపకులసతి, క్యాట్స్ ఇన్ఛార్జి ప్రొఫెసర్ కె.ఎన్.ఎస్.ఆచార్య హాజరయ్యారు. వివిధ ఇంజనీరింగ్ విభాగాల అధిపతులు, హ్యూమానిటీస్, లీ–స్కూల్ డైరెక్టర్లు , స్కూల్ ఆఫ్ సెర్చ్ ఇన్చార్జి ప్రిన్సిపాల్, క్యాట్స్ బృూఎందం, అతిథ్య విభాగం, పరీక్షల విభాగం, మానవ వనరుల విభాగాల ప్రతినిధులను ఉద్దేశించి ఆయన ప్రసంగించారు. గీతం పరీక్షా ప్రక్రియ సంస్కరణలు, సామర్థ్యం, పారదర్శకతను పెంపొందించడానికి డిజిటల్ సాంకేతికతలను స్వీకరించడంపై వారు దృూఎష్టి సారించారు. పరీక్షా ప్రక్రియ విధాన్నంతా పునర్ మూల్యాంకనం చేయడం, బయోమెట్రిక్ ద్వారా ప్రవేశం, క్యూఆర్ కోడ్ ప్రామాణీకరణ వంటి డిజిటల్ సాంకేతికతలను పరిచయం చేయడం, మానవ ప్రమేయాన్ని తగ్గించడం వంటిని వాటి సాధ్యాసాధ్యాలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై చర్చించారు. డిజిటల్ కెమెరా పర్యవేక్షలో తరగతి గదులు, లెక్ట్ వీడియో ఫీడ్ ట్రాకింగ్, మొబైల్ యాప్ ఆధారిత మద్దతు, వంటి ప్రతిపాదిత డిజిటల్ సాంకేతికథలను అమలు చేయవలసి ఉంటుందనే అభిప్రాయానికి వచ్చారు. ఈ సాంకేతికతలను వినియోగించి పరీక్షలో నిర్వహణ కోసం తరగతి గదుల కేటాయింపులను ఆటో మేట్ చేయడం, ఇన్విజిలేషన్ ప్రక్రియలను ట్రాక్చేయడం, జవాబుపత్రాలను సురక్షిత నిల్వచేయడం వంటివి లక్ష్యంగా పెట్టుకున్నారు. అధ్యాపకులు విధులను ఆధునిక సాంకేతికత సాయంతో పర్యవేక్షించడం, హాజరును సులువుగా తీసుకోవ డంతో పాటు పరీక్షల సమయంలో దుర్వినియోగాలను నివారించడానికి డిజిటల్ సాధనాలను ఉపయోగిస్తారు. ఈ సందర్భంగా సద్యులు లేవనెత్తిన సందేహాలకు ప్రొఫెసర్ కె.ఎన్.ఎస్. ఆచార్య తగిన జవాబులిచ్చి సమాధానపరిచారు. కార్యశాల చైర్ పర్సన్ ప్రొఫెసర్ ఎన్. సీతారామయ్య పర్యవేక్షణలో, ఈఈసీఈ విభాగాధిపతి ప్రొఫెసర్ టి.మాధవి సారథ్యంలో, చీఫ్ టెక్నాలజీ ఆఫీసర్ (సీటీవో) జిగోపాలకృూ ఎష్ణ సమన్వయంతో ఈ వర్క్షాప్ విజయవంతంగా ముగిసింది, డిజిటల్ టెక్నాలజీ లను స్వీకరించడం ద్వారా పరీక్షా ప్రక్రియను మెరుగుపరచడానికి గీతం కట్టుబడి ఉందని ఈ కార్యశాల నిర్వహణ ద్వారా చాటిచెప్పారు

## గంధం రాములుకు గద్దె విజయ్నేత పుట్టిన రోజు శుభాకాంక్షలు



### ఓల్డేజ్ హెూమ్లో అన్నదానం

వనస్థలిపురం,మేజర్న్యూస్ఃతెలంగాణ ప్రైవేట్ టీచర్స్ అసోసియేషన్ స్టేట్ ప్రసిడెంట్ గంధం రాములుకు సామాజిక కార్యకర్త గద్దె విజయ్నేత శుభాకాంక్షలు తెలిపారు. గందం రాములు పుట్టిన రోజును పురస్కరించుకొని వనస్థలిపురంలోని ఓల్డేజ్ హోమ్లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో గద్దె విజయ్నేత వారి మిత్ర బృందంతో కలిసి పుష్పగుచ్చాలు అందజేయడంతో పాటు శాలువాతో సత్కరించారు. అనంతరం ఆశ్రమంలో అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఈతెలంగాణ ప్రైవేట్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులుగా ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం ముందుకు సాగుతున్న గంధం రాములు భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించి సమస్యల పరిష్కారానికి ముందుకు సాగాలని ఆ దిశగా భగ వంతుడు వారికి ఆయురారోగ్యాలు ప్రసాదించాలని ఈ సందర్భంగా గద్దె విజయ్నేత ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పురుషోత్తం, ధనలక్ష్మి, రెడీ టు సర్వ్ శంకర్, దాసునాయక్, రాజ్కుమార్, నవీన్, శ్రీను,

## క్రీడలో మూడవ రోజుకు చేరిన కార్మికుల ధర్నా



వనస్థలిపురం,మేజర్న్యూస్ఃహయత్నగర్ క్రీడలో పని చేస్తున్న కాంట్రాక్ట్ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని, కనీస వేతనాలుపెంచాలని డిమాండ్ చే స్తు చేపట్టిన ధర్నా శనివారంతో మూడవ రోజుకు చేరుకుంది. మూడవ రోజు నిరసన కార్యక్రమానికి సిఐటియు జిల్లా ఉపాధ్యాక్షులు కీసర నర్సిరెడ్డి మాట్లాడుతూ క్రీడా యాజమాన్యం మొండిగా వ్యవహరిస్తుందని, అతి తక్కువ వేతనాలతో కార్మికులతో వెట్టి చాకిరి చేయిస్తుందన్నారు. తక్షణమే కార్మికుల వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు. కార్మికుల సమస్యల పరిష్కారం కోసం యాజమాన్యానికి వినతి పత్రాలు అందజేయడంతో పాటు శాంతియుతంగా నిరసన కార్యక్రమాలు చేపట్టినా యాజమాన్యం మొండిగా వ్యవహరిస్తుందని అందుకోసం రాబోయే రోజుల్లో క్రీడా కార్యాలయం ముట్టడి కార్యక్రమంతో పాటు, అనంతరం లేబర్ కార్యాలయాల ముట్టడి కార్యక్రమం చేపడతామని కీసర నర్సిరెడ్డి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు దర్శన్, అశోక్, శ్రీశైలం, సత్తయ్య,నాగమణి, అరుణకుమారి, అనిత, మమత, లావణ్య తదితరులు పాల్గొన్నారు.



కాప్రా, మేజర్ న్యూస్..కాప్రా డివిజన్ పరిధిలోని వాల్వర్ నగర్ లొ ఫుట్ బాల్ క్లబ్ కోచ్ లు శివకుమార్, జాషువా,జానీ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన నేషియా హెల్త్ క్యాంపును శనివారం స్థానిక కార్పోరేటర్ స్వర్ణరాజ్ శివమణి ప్రారంభించారు. ఈ క్యాంపులో 12 సంవత్సరాల వయస్సు నుండి 18 సంవత్సరాల వయస్సు గల బాల బాలికలకు ఉచితంగా వైద్య సేవలను అందించారు. దాదాపు 100మంది బాల బాలికలు ఈ క్యాంపులో ఉచితంగా వైద్య సేవలను పోందారు. ఈ సందర్భంగా ఉచిత వైద్య శిభిరం నిర్వహకులను కార్పోరేటర్ స్వర్ణరాజ్ శివమణి అభినందించారు.




కాప్రా,మేజర్ న్యూస్..హనుమాన్ జయంతి సందర్భంగా కుషాయిగూడ శ్రీసాయి రేడియోటర్ యాజమాని ,మల్లాపూర్ రెడ్డి సంఘం అధ్యక్షులు దోమ శ్రీనివాస్ రెడ్డి తాను ఏర్పాటు చేసిన చలివేంద్రం వద్ద పానకం పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సేవలోనే తనకు తగిన సంతృూ ఎప్తి లభించిందని అన్నారు. ప్రతి యేటా తమ షాపు ఎదుట చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్నట్లు తెలిపారు.



కాప్రా,మేజర్ న్యూస్..కాప్రా సర్కిల్ హెచ్ బికాలనీ డివిజన్ చేందిన పానుగంటీ రేణుక ఉపేందర్ కు బీఆర్ఎస్ ప్రభుత్వం మంజూరు చేసిన డబుల్ బెడ్ రూం ఇంటీ గృూఎహ ప్రవేశానికి శనివారం ఉప్పల్ ఎంఎల్ఎ బండారి లక్ష్మారెడ్డి,డివిజన్ కార్పోరేటర్ జెరిపోతుల ప్రభుదాస్,మాజీ కార్పోరేటర్ గుండారపు శ్రీనివాస్ రెడ్డి లు హజరై కుటుంభ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు....

## వివిధ శాఖల అధికారులతో కలిసి కార్వాన్ నియోజకవర్గంలో పర్యటించిన కార్వాన్ ఎమ్మెల్యే కౌసర్‌మోహియుద్దీన్



అబిడ్స్ జోన్ ఇన్‌ఛార్జ్,మేజర్‌న్యూస్ఃహైదరాబాద్ ఎం.పి. అ స ద ు ద్దీ న్ ఓవైసీ ఆదేశాలమేరకు శుక్రవారం కార్వాన్ ఏమ్మెల్యే కౌసర్‌మోహియుద్దీన్ ప్రత్యేకంగా జలమండలి,బల్దియా అధికారులతోకల్సి నియోజకవర్గంలోని పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన టోలిచౌకిలోని రుమాన్ హోటల్ చౌరస్తావద్ద ఆగిపోతున్న నీటి పాయింట్‌ను తనిఖీ చేశారు. సాలార్‌జంగ్ కాలనీ,కాకతీయనగర్ టన్నెల్ పనులు,వయా పిల్లర్ నెం. 58,అహ్మద్ కాలనీలో ఆగిపోతున్న నీటి గుంతలను కంపెనీబాగ్‌వైపుకు దారిమళ్ళింపు పనులు,లంగర్‌హౌజ్,హుడా పార్కు పైప్‌లైన్ వర్క్ మూసివైపుకు దారిమళ్ళింపు పనులను పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో పలువురు కార్పొరేటర్లు, పార్టీ నేతలు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాలను నియంత్రించాలి

### డిజిపికి ఫిర్యాదు చేసిన భాజపా నేత కీర్తి రెడ్డి



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : సైబర్ నేరాలు రోజురోజుకు విపరీతంగా పెరిగిపోతున్న నేపథ్యంలో అనేకమంది అమాయకులు బలవుతున్నారని భాజపా నాయకురాలు కీర్తి రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు శనివారం సైబర్ నేరాలకు పాల్పడుతున్న వారిని కఠినంగా శిక్షించి , వారి ఆగడాలను అరికట్టాలని తెలంగాణ రాష్ట్ర డీజీపీకి ఫిర్యాదు చేశారు . ఈ సందర్భంగా డిజిపి కార్యాలయం ముందు ఆమె మాట్లాడుతూ... సైబర్ నేరగాళ్లు పోలీసుల ముసుగులో టెక్నాలజీని ఉపయోగించుకుని కోట్లరూపాయలు దండు కుంటున్నారన్నారన్నారు. గత ప్రభుత్వం ఫోన్ టాపింగ్‌ల మీద పెట్టిన శ్రద్ధ, ప్రజారక్షణ పై పెట్టలేదని తీవ్రంగా విమర్శించారు.తమ వినతిని స్వీకరించిన డిజిపి సానుకూలంగా స్పందించారాన్నారు. సైబర్ నేరగాళ్లపై చర్యలు చేపడతామని, వారిని ఉక్కుపాదంతో అణిచివేస్తానని హామీ ఇచ్చారన్నారు. నేరాలను అరికట్టేందుకు ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు విషయమై త్వరలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి వినతి పత్రం అందజేయనున్నట్లు తెలిపారు.

## 'శాస్త్రీయ నృత్యసంగీత రీతుల' పై సదస్సు



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ : నవ్యనాటక సమితి ఆధ్వర్యంలో భారతీయ శాస్త్రీయ నృత్యసంగీత రీతుల పరిశోధనాత్మక ప్రసంగ పరంపరలో నృత్యసంగీతం పై సదస్సు త్యాగరాయగానసభలో జరిగింది .కేంద్రసంగీత నాటక అకాడమీ ఉస్తాద్ బిస్మిల్లాఖాన్ యువ పురస్కార గ్రహీత శ్వేతాప్రసాద్ కీలక ఉపన్యాసం చేసారు. శాస్త్రీయతకు భిన్నంగా కేవలం తమకు తోచిన్నట్లు చేసే సంగీత నృత్యకారుల వైఖరులను ఆమె సోదాహరణంగా విమర్శించారు. సభలో నవ్వులు పూయించారు. పెద్ద సంఖ్యలో యువ సంగీత నృత్యారులు హాజరయ్యారు. జి.వసుంధర, వి.ఆనందమోహన్, డా.నండూరి విద్యారణ్యస్వామి అతిథులుగా పాల్గొన్నారు. నవ్యనాటక సమితి అధ్యక్షులు వి.విజయకుమార్, యు.హెచ్.హరనాథబాబు,సుధామాల నిష్టల,యు.వి.ఎల్.ఆనంద, ఆర్ఎస్ సుధారాణిలు సభను సమన్వయం చేసారు.

## కర్మన్ ఘాట్ ధ్యానాంజనేయ స్వామి ఆలయానికి పోటెత్తిన భక్తజనం

కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్ :వైశాఖ దశమి హనుమజ్జయంతి పర్వదినమును పురస్కరించుకొని శనివారం కర్మన్ ఘాట్ ఆంజనేయ స్వామి దేవాలయమునకు వేలాది సంఖ్యలో భక్తులు తరలి వచ్చి శ్రీ స్వామి వారినీ దర్శించుకున్నారు.భక్తుల రద్దీని ముందుగానే ఊహించి ఆలయ పాలకమండలి ప్రత్యేక క్యూ లైన్లు ఏర్పాటు చేసి భక్తులు దర్శనములు సాఫీగా చేసుకొనుటకు ప్రత్యేక చర్యలు చేపట్టారు.ప్రసాద కౌంటర్ల వద్ద క్యూ లైన్లు ఏర్పాటు చేసి ప్రసాదములు భక్తులకు అందే విధంగా వెస్సలు బాటు కల్పించారు.ఆలయ ప్రాంగణములో భక్తులకు ఎండల నుండి ఉపశమనం కొరకు, దర్శనముల క్యూ లైన్ల వద్ద, ప్రసాదము కౌంటర్ల వద్ద చలువ షెడ్డులు ఏర్పాటు చేయడం జరిగింది. వేసవి తాపాన్ని అధిగమించే%శీ%దుకు భక్తులకు మంచి నీటి సౌకర్యము, ఉచిత మజ్జిగ, ప్రసాదము పంపిణీ చేశారు.ఆలయ కార్యనిర్వహణాధికారి శ్రీనివస శర్మ భక్తులకు సౌకర్యవంతంగా దర్శనములు చేసుకొనుటకు, ప్రసాదముల పంపిణీకి, మంచినీరు, భద్రతా సౌకర్యము ల పనితీరు పర్యవేక్షించడం జరిగినది. కార్యక్రమములో ఆలయ చైర్మన్ నల్ల రఘుమారెడ్డి, ధర్మకర్తలు మేక సురేందర్ రెడ్డి, నారగోని శ్రీనివాస్ యాదవ్, చాతిరి మధూసూదన్ సాగర్, గూడూరు మధుసూదన్ రెడ్డి, చీర తిరుమలేష్, చేగోని సురేష్ గౌడ్, గోగి రెడ్డి అంజి రెడ్డి,



బిల్లకంటి కిరణ్ కుమార్, బీసుకుంట్ల సతీష్ గౌడ్, ముద్ద కళ్యాణ్ చక్రవర్తి, బబ్బూరి ఆనంద్ కుమార్ గౌడ్, సంబరాజు శైలజ లు, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వర్షాలతో ఇబ్బందులు లేకుండా ముందస్తు చర్యలు : డిప్యూటీ కమిషనర్ తిపర్తి యాదయ్య



ఎల్‌బినగర్,మేజర్ న్యూస్ : రాబోవు వర్షాకాలన్ని దృష్టిలో ఉంచుకొని లోతట్టు ప్రాంతాలలో వర్షపు నీటి నిల్వ వలన ప్రజలకు ఇబ్బంది కలగకుండా చర్యలు తీసుకుంటున్నామని హయత్నగర్ డిప్యుటీ కమీషనర్ డాక్టర్ తిపర్తి యాదయ్య అన్నారు.చెరువు చుట్టుప్రక్కలి కాలనీలలోకి నీళ్లు నిలువ ఉండకుండా ఉండుటకు చెరువుల నుండి వెలువడు నాళాలలో పేరుకుపోయిన ప్లాస్టిక్ పేపర్లను ప్లాస్టిక్ బాటిల్ను ఇతర చెత్త పదార్థాలను తొలగించడం జరుగుతుంది అన్నారు అందులో భాగంగా హయత్నగర్ సర్కిల్ పరిధిలోని నాగోల్ పెద్ద చెరువు, చిన్న చెరువు, హయత్నగర్ చెరువు, మనసురాబాద్ చెరువులను లోతట్టు ప్రాంతాను గుర్తించి చెత్తనుతొలగించమని ఇంజనీరింగ్, శానిటేషన్ సిబ్బంది తో కలిసి ముందస్తు చర్యలు చేపడుతున్నామని అన్నారు వర్షాకాలంలో కాలువలనుండి నీరు సా పీగా వెలువడుట కొరకు కల్వర్టుల దగ్గర చెరువుల తూముల దగ్గర అలుగుల దగ్గర వృధాపదార్థాలను ప్లాస్టిక్ పేపర్లను అత్యవసరంగా క్లీనింగ్ చేయడమునకు ప్రత్యేకమైన మనుషులను పెట్టి క్లీన్ చేయడము జరుగుతుంది ఈ కార్యక్రమం లో మున్సిపల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రమేష్, శానిటరీ సూపర్వైజర్ చంద్రశేఖర్ రెడ్డి, అసిస్టెంట్ ఇంజనీర్ రాకేష్ లతో కలిసి అన్ని చెరువులను తూములను ఇన్స్పెక్షన్ చేయడం జరిగిందని తెలిపారు.

## మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన అంబాల నారాయణ గౌడ్

హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ :అమెరికా పర్యాటన ముగించుకుని రాష్ట్రానికి తిరిగి వచ్చిన బిసి సంక్షేమం మరియు రవాణాశాఖ మంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్ గౌడ్ ను గౌడ ఐక్య సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు అంబాల నారాయణ గౌడ్ మర్యాదపూర్వకంగా శనివారం కలిశారు. ఈ సందర్భంగా వారికి కరీంనగర్ మాజీ ఎమ్మెల్యే కోడూరి సత్యనారాయణ గౌడ్ తో కలిసి సచివాలయంలో పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... అమెరికా పర్యటనను ముగించుకొని క్షేమంగా రాష్ట్రానికి తిరిగి రావడం చాలా సంతోషకరంగా ఉందని అన్నారు. సౌమ్యుడిగా, కార్య దక్షుడిగా, విజన్ ఉన్న నేతగా పేరు ఉన్న పొన్నం ప్రభాకర్ గౌడ్ తమ జాతి యావత్తుకు మార్గనిర్దేశకుడని కొనియాడారు. ప్రభుత్వములో పరిపాలనాధక్షుడిగా పేరు గడించడం మాఅందరకు సంతోషదాయకమని



అంబాల నారాయణ గౌడ్ పేర్కొన్నారు.

## టిఎన్‌జివోస్ యూనియన్ హైదరాబాద్ జిల్లా ఆధ్వర్యంలో క్యాన్సర్ ఆసుపత్రిలో అన్నదాన కార్యక్రమం



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ఃటి.ఎన్.జి.వోస్ యూనియన్,హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు,అసద్ అన్వర్ మెమోరియల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు, డా. ఎస్. ముజీబ్‌హుస్సేనీ ఆధ్వర్యంలో శుక్రవారం రోగుల సహాయకులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ముజీబ్‌హుస్సేనీ మాట్లాడుతూ మహమ్మారి రోగమైన క్యాన్సర్ బారినపడ్డ పేద రోగులకు అన్నదాన సహాయం చేయడం దేవుడు తనకిచ్చిన గొప్పవరం అని, కీర్తిశేషులు అయిన తన తల్లిదండ్రుల పేరుమీద అన్నదాన కార్యక్రమంను నిర్వహిస్తున్నందుకు కాని, సహాయం చేస్తున్న కుటుంబ సభ్యులకు, బంధుమిత్రులకు,కార్యవర్గ సభ్యులకు ప్రత్యేకంగా తాను కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రతినిధులు కె.ఆర్.రాజ్‌కుమార్,మహ్మద్ అబ్దుల్ ముజీబ్, వైదిక్,బి. శంకర్,ముఖీం ఖురేషి, ఏ.పి.ఆర్.ఓ. మహ్మద్ వహీద్, మహ్మద్ ముస్తఫా షరీఫ్, మహ్మద్ హబీబ్‌ఛావూష్, మిత్రులు సయ్యద్ జమాల్,జహంగీర్, ఆసుపత్రి యూనిట్ ప్రతినిధులు శివకుమార్, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ఉత్కర్ష్ ఎస్ఎఫ్బీ (స్మాల్ ఫైనాన్స్ బ్యాంకింగ్) నూతన అవుట్‌లెట్ ప్రారంభం



సోమాజిగూడ/మేజర్ న్యూస్:ఉత్కర్ష్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ (ఉత్కర్ష్ ఎస్ ఎఫ్ బి ఎల్) జార?ండ్, రాంచీలోని ఖుంటిలో బ్యాంక్ యొక్క 900వ అవుట్‌లెట్ ను ప్రారంభించినట్టు ఆ సంస్థ డైరెక్టర్ గోవింద్ సింగ్ తెలిపారు. తమ బ్యాంకు విస్తృత విస్తరణలో భాగంగా బీహార్, జార?ండ్, ఉత్తరప్రదేశ్ అంతటా నూతనంగా ప్రారంభించిన ఏడు కొత్త అవుట్‌లెట్‌లు ఉన్నాయన్నారు. దీనితో, బ్యాంక్ ఇప్పుడు జార?ండ్‌లో 81 బ్యాంకింగ్ అవుట్‌లెట్‌లను, దేశవ్యాప్తంగా మొత్తం 903 అవుట్‌లెట్‌లను నిర్వహిస్తోందన్నారు.జార?ండ్ రాంచీలోని కుంతీ కస్టమర్‌లు ఇప్పుడు బ్యాంక్ ఉత్పత్తులు సేవల యొక్క విస్తృత శ్రేణికి ప్రాప్యతను కలిగి ఉంటారన్నారు. ఉత్కర్ష్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లో పొదుపు ఖాతాలు, కరెంట్ ఖాతాలు, స్థిర డిపాజిట్లు, రికరింగ్ డిపాజిట్లు, గృహ రుణాలు, వ్యాపార రుణాలు, ఆస్తిపై రుణాలు, క్రెడిట్, బీమా పెట్టుబడి ఉత్పత్తులు వంటి వివిధ రుణ ఉత్పత్తులు ఉన్నాయన్నారు. బ్యాంక్ యొక్క విస్తృతమైన అవస్థాపన, డిజిటల్ బ్యాంకింగ్ సామర్థ్యాలు ఏటీఎం నెట్‌వర్క్ సమీకృత కస్టమర్ సేవను అందించడం లక్ష్యంగా పెట్టుకుందని చెప్పారు.

# ఇంటింటికి డిసిసిబి బ్యాంకు సేవలు

## ఎంపీపీ జంగం శ్రీనివాస్ బ్యాంకు మేనేజర్ కలీముద్దీన్



పెద్ద శంకరంపేట్ మేజర్ న్యూస్ : ఇంటింటికి డి సి సి బి బ్యాంకు సేవలను సద్వినియోగం చేసుకోవాలని పెద్ద శంకరంపేట ఎంపీపీ జంగం శ్రీనివాస్.. డిసిసిబి బ్యాంకు మేనేజర్ కలీముద్దీన్ లు అన్నారు.. శనివారం పెద్ద శంకరంపేట లోని డిసిసిబి బ్యాంకులో ఇంటింటికి డిసిసిబి సేవల కార్యక్రమం డిపాజిట్ల సేకరణ మహోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డి సి సి బి బ్యాంకు ద్వారా అందిస్తున్న సేవలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి వీణ సుభాష్ గౌడ్.. మాజీ సర్పంచ్ అలుగుల సత్యనారాయణ.. పి ఎ సి ఎస్ అల్లాదుర్గం చైర్మన్ దుర్గారెడ్డి.. ఫీల్డ్ అసిస్టెంట్లు చంద్రశేఖర్ భానుచందర్ తుకారాం డిసిసిబి బ్యాంకు సిబ్బంది ఖాతాదారులు మహిళా సంఘాల బాధ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డికి మంత్రి పదవి ఇవ్వాలి

## కాంగ్రెస్ నాయకులు సుదర్శన్

నిజాంపేట్ సూర్య మేజర్ న్యూస్ : నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డికి మంత్రి పదవి ఇవ్వాలని బాచేపల్లి గ్రామ కాంగ్రెస్ నాయకుడు శేకలి సుదర్శన్ శుక్రవారం ఒ ప్రకటనలో కోరారు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో ప్రత్యేక రాష్ట్రం ఏర్పడి అనంతరం కూడా ఇంతవరకు నారాయణఖేడ్ నియోజకవర్గానికి మంత్రి పదవి నోచుకోలేదన్నారు సీఎం పెద్దమనసు చేసుకొని మారుమూల ప్రాంతమైన నియోజకవర్గం అన్ని విధాలుగా అభివృద్ధి చెందాలంటే ఎమ్మెల్యే డాక్టర్ పి.సంజీవరెడ్డి కి మంత్రి పదవి కట్టబెట్టాలని వారు కోరారు.



# ఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డికి మంత్రి పదవి ఇవ్వాలి

## : ఎన్ఎస్యుఐ జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి

నారాయణఖేడ్ సూర్య మేజర్ న్యూస్ : నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డికి మంత్రి పదవి ఇవ్వాలని నారాయణఖేడ్ మండల్ చాప్ట.కె గ్రామానికి చెందిన ఎన్ఎస్యుఏ జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి శుక్రవారం ఒ ప్రకటనలో కోరారు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో ప్రత్యేక రాష్ట్రం ఏర్పడి అనంతరం కూడా ఇంతవరకు నా రా య ı ణ ఖే డ్ నియోజకవర్గానికి మంత్రి పదవి నోచుకోలేదన్నారు సీఎం పెద్దమనసు చేసుకొని మారుమూల ప్రాంతమైన నియోజకవర్గం అన్ని విధాలుగా అభివృద్ధి చెందాలంటే ఎమ్మెల్యే డాక్టర్ పి.సంజీవరెడ్డి కి మంత్రి పదవి కట్టబెట్టాలని వారు కోరారు.



# జిల్లాలోని అన్ని పాఠశాలల్లో అన్ని మౌలిక వసతులు ఏర్పాటు చేసి రాష్ట్రంలోనే ఆదర్శ జిల్లాగా పేరుపొందేలా పాఠశాలలను తయారు చేయాలి

పాఠశాలల పున:ప్రారంభానికి ముందు పూర్తిస్థాయిలో చేపట్టిన పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని ఏఓలను ఆదేశించారు

- పనుల్లో ఆలసత్వం వహిస్తే సహించేది లేదు.
- ప్రభుత్వ పాఠశాలలో విద్య ప్రమాణాలు పెంచాలి.

**–జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**







మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి ; అమ్మ ఆదర్శ పాఠశాల పనుల తనిఖీల్లో భాగంగా నర్సింగి మండలంలోని జాప్తి శివునూర్ పాఠశాలను సందర్శించడం జరిగింది.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ పాఠశాలలో జరుగుతున్న సంప్ నిర్మాణం, ఎలక్ట్రిసిటీ పనులను పరిశీలించి తగు సూచనలు చేశారు.మా ఆదర్శ పాఠశాలలకు రెండో విడత అడ్వాన్సుగాను మరొక 25% నిధులు విడుదల చేయడం జరిగిందని, ఇప్పటి వరకు మొత్తం 50% నిధులువిడుదల చేశామని వీటిని వినియోగించుకుని అన్ని పాఠశాలల్లో పూర్తిస్థాయిలో పనులను జూన్ 5 వ తారీఖు లోగా పూర్తి చేయాలని ఆఇలను, ౦ఇ లను ఆదేశించారు. త్వరలో ప్రారంభమయ్యే బడిబాట కార్యక్రమంలో గ్రామంలోని బడి మానివేసిన పిల్లలందరినీ ప్రభుత్వ బడులలో నమోదు చేయించాలని ఉపాధ్యాయులను ఆదేశించారు.ప్రభుత్వ పాఠశాలలు ఆధునికతను సంతరించుకొని ఆహ్లాదకరంగా తయారు చేసేందుకు చేపట్టిన మరమ్మత్తు పనులను సకాలంలో పూర్తి చేయుటకు చర్యలు పెండింగులో ఉన్న పనులను వేగవంతం చేసి యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని పాఠశాలలు ప్రారంభం అయ్యే నాటికి రెండు రోజుల ముందే పనులు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అన్నారు. పాఠశాలలు తనిఖీకి ఎప్పుడైనా సెంట్రల్ టీం వచ్చినా పిల్లలకు అన్ని వసతులను ఏర్పాటు చేశామని గర్వంగా చెప్పుకునేలా ఉండాలని కలెక్టర్ అన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పాల్గొన్నారు.


# జూన్ 3 నుండి ఎస్.ఎస్.సి. అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలు

మెదక్ మేజర న్యూస్ ప్రతినిధి ; మార్చ్ 2024లో జరిగిన పదవ తరగత పబ్లిక్ పరీక్షలలో అనుతీర్ణులైన విద్యార్థుల కోసం రాష్ట్ర వ్యాప్తంగా జూన్ 3 నుండి 13 వరకు అడ్వాన్స్ సప్లిమెంటరీ పరిక్షలు నిర్వహించనున్నారు, మెదక్ జిల్లాలో మొత్తం (783 మంది విద్యార్థులున్నారు. ఇందుకుగాను మెదక్ పట్టణంలో ప్రభుత్వ బాలికోన్నత పాఠశాల మరియు ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలు పరీక్షా కేంద్రాలుగా ఏర్పాటు చేయబడినాయి. పరీక్షలు ఉదయం 9.30 గం. నుండి మద్యాహ్నం 12.30గం వరకు నిర్వహించబడతాయి. జనరల్ సైన్స్ మాత్రం పార్ట్-1 మరియు పార్ట్-1। గా రెండు రోజులు ఉంటుంది. 8వ తేదీ నాడు ఉ:09:30జీఝ నుండి 11:00జీఝ వరకు పార్ట్-1 పిసికల్ సైన్స్ 10 వ తేదీ నాడు పార్ట్-ఎఎ జీవ శాస్త్రం ఉంటాయి.ప్రతి పరీక్షా కేంద్రంలో సీసీటీవీ కెమెరాతో పాటు సిట్టింగ్ స్క్వాడ్ కూడా ఏర్పాటు చేయల్సిందిగా ఆదేశాలు జారీ అయ్యాయి. ప్రతి కేంద్రంలో ప్రదమ చికిత్స కొరకు ఒక ఏఎన్ఎం నియమింపబడనున్నారు.05 నిలు ఆలస్యంగా వచ్చినట్లైతే విద్యార్థులు లోనికి అనుమతించబడరు.


కనుక విద్యార్థులు పరీక్ష సమయానికి గంట ముందుగా కేంద్రానికి చేరుకోవాలి. ఉ.9:00 నుండే విద్యార్థులు లోనికి అనుమంపబడతారు. విద్యార్థులు, ఇన్విజిలేటర్లు,చీప్ సూపరింటెండెంట్ తో సహా ఎవరు కూడా సెల్ ఫోన్ గాని లేక ఇతర ఎలక్ట్రానిక్ సామాగ్రి గాని లోనికి తీసుకోని వెళ్ళరాదని కఠిన ఆంక్షలు విధించారు.

# జొన్నల కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన పిఎసిఎస్ చైర్మన్

నిజాంపేట్ మేజర్ న్యూస్ : నారాయణఖేడ్ నియోజకవర్గంలోని నిజాంపేట మండల్ బాచేపల్లి గ్రామంలో సహకార సంఘం బాచేపల్లి అద్వర్యంలో ఏర్పాటు చేసిన జొన్నల కొనుగోలు కేంద్రాన్ని శనివారం పరిశీలించిన పిఎసిఎస్ చైర్మన్ సంగారెడ్డి







ఈ కార్యక్రమంలో వారి వెంట కార్యదర్శి మరియు రైతు సోదరులు తదితరులు పాల్గొన్నారు.

# బడిబాట కార్యక్రమం విజయవంతం చేయాలి




మేజర్ న్యూస్,నంగునూర్:- ఈనెల 3 నుంచి 19 వరకు జరిగే బడిబాట కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నంగునూరు మండల ఇంచార్జ్ విద్యాధికారి సత్తు యాదవ రెడ్డి అన్నారు, శనివారం ఎంపీపీ కార్యాలయంలో ఎంపీడీవో మాట్ల వేణుగోపాల్ అధ్యక్షతన మండల పరిధిలోని వివిధ ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు మరియు అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ ల సమావేశం నిర్వహించారు, ఈ సందర్భంగా మండల విద్యాధికారి మాట్లాడుతూ బడి ఈడు పిల్లలను బడిలో చేర్పించే విధంగా ప్రతి ఒక్క ఉపాధ్యాయులు కృషి చేయాలని అన్నారు.

ప్రభుత్వ బడులోని నాణ్యమైన విద్య లభిస్తుందని అని అన్నారు, ఎంపీడీవో వేణుగోపాల్ మాట్లాడుతూ అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ఆధ్వర్యంలో పాఠశాలలో జరిగే పనులను ఈ నెల 10లోగా పూర్తి చేసే విధంగా ప్రధానోపాధ్యాయులు కృషి చేయాలి అన్నారు, బడిబాట కార్యక్రమంలో అంగన్వాడీలు ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ ల సహకారంతో ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు చేరే విధంగా ప్రచారం నిర్వహించాలన్నారు,

ఈ కార్యక్రమంలో తహసిల్దార్ ఆర్ అనిల్ కుమార్,మండల విద్యనోడల్ అధికారి ప్రభాకర్ రావు, రాజగోపాల్ పేట ఏ ఎస్ఐ శ్రీనివాస్ గౌడ్, ఇంచార్జ్ ఐకెపి ఏపిఎం పంగ లింగం, ప్రధానోపాధ్యాయులు రామ స్వామి గౌడ్,కనకయ్య, నాగార్జున రెడ్డి,రమేష్,సుధాకర్, ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ రవీందర్ గౌడ్, మనీష్ కుమార్, పొన్నామల్ల రాములు, రామకృష్ణ వివిధ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్లు వెలుగు సిబ్బంది సిఆర్పిలు తదితరులు పాల్గొన్నారు

# బడి ఈడు పిల్లలను బడిలో చేర్పించాలి : ఎంపీడీవో రామ్మోహన్



మద్దూర్/మేజర్ న్యూస్ : బడి ఈడు పిల్లలను బడిలో చేర్పించాలని ఎంపీడీవో రామ్మోహన్ అన్నారు శనివారం మద్దూరు మండల పరిషత్ కార్యాలయంలో ఈనెల మూడవ తేదీ నుండి 19వ తేదీ వరకు జరిగే బడిబాట కార్యక్రమం పై మండల లైన్ డిపార్ట్మెంట్ అధికారులతో సమావేశం నిర్వహించారు. సందర్భంగా ఎంపీడీవో రామ్మోహన్ మాట్లాడుతూ బడి ఈడు పిల్లలను బడిలో చేర్పించే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. బడి ఈడు పిల్లలు ఉన్న ప్రతి ఇంటికి వెళ్లి తల్లిదండ్రులకు ప్రతి అధికారి అవగాహన కల్పించాలన్నారు. మూడవ తేదీ నుండి 19వ తేదీ వరకు నిర్వహించే కార్యక్రమాలను విజయవంతం చేయాలని లైన్ డిపార్ట్మెంట్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల మోడల్ అధికారి వరదరాజులు, ఎంపీఓ ఖాజా మోహినుద్దీన్, ఐసిడిఎస్ సూపర్వైజర్ పుష్పలత, ఏపిఎం బాబురావు, వెలుగు సీసీలు, సి ఆర్ పి లు తదితరులు పాల్గొన్నారు.

# జాలపల్లి ఆంజనేయస్వామి ఆలయంలో హనుమాన్ జయంతి వేడుకలు



మద్దూర్/దూల్మిట్ట, మేజర్ న్యూస్ : దూల్మిట్ట మండలంలోని జాలపల్లి గ్రామంలో ఆంజనేయస్వామి ఆలయంలో హనుమాన్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో వర్షాలు సమృద్ధిగా కురవాలని అందరూ అష్ట ఐశ్వర్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని పాడిపంటలు సమృద్ధిగా పండి ప్రజలు మరింత అభివృద్ధి చెందాలని కోరుకుంటూ ఆంజనేయస్వామికి అభిషేకం అర్చనలు ప్రత్యేక పూజలు తదితర కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఎంపీటీసీ చెట్కూరి కళ్యాణి కమలాకర్ యాదవ్, మాజీ సర్పంచులు కరుణ తిరుపతి యాదవ్, గంగాధర్, రాంప్రసాద్, బంగారం నరసింహులు, వెంకటయ్య, భాస్కర్ రెడ్డి, యాసరేని నరసింహులు, రామ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పరామర్శ



నిజాంపేట్ సూర్య మేజర్ న్యూస్ : నారాయణఖేడ్ నియోజకవర్గం లోని నిజాంపేట్ మండలం బాచేపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు పట్లోళ్ల అంజి రెడ్డి శుక్రవారం మరణించినందున వారి పార్తివదేహానికి పూలమాలవేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యాన్ని చెప్పిన ఖేడ్ మాజీ ఎమ్మెల్యే మహా రెడ్డి భూపాల్ రెడ్డి వారి వెంట పిఎసిఎస్ చైర్మన్ సంగారెడ్డి మాజీ వైస్ ఎంపీపీ అంజిరెడ్డి నాయకులు వెంకట్ రెడ్డి సంగారెడ్డి సాయి రెడ్డి కిష్టారెడ్డి బాల్ రెడ్డి హనుమంత్ రెడ్డి సంగమేష్ తదితరులు పాల్గొన్నారు.

# కాళికామాతకు లక్ష పుష్పార్చన




మద్దూర్/మేజర్ న్యూస్ : మద్దూరు మండలంలోని గాగిలాపూర్ కాళికామాత ఆశ్రమంలో జరుగుతున్న వార్షికోత్సవ కార్యక్రమాల్లో భాగంగా శనివారం కాళికామాతకు లక్ష పుష్పాలతో అర్చన చేశారు. ఈ సందర్భంగా అఖండ దీపారాధన సర్వదేవతా పూజ, కాళికామాతకు అభిషేకం, మహా చండీయాగం, పరమయోగిని కాళికామాతకు పాదపూజ, తదితర కార్యక్రమాలు నిర్వహించారు. ఈ వార్షికోత్సవ కార్యక్రమానికి వివిధ గ్రామాల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

# క్రీడలతో మానసికోల్లాసం



బెజ్జంకిసూర్యన్యూస్: క్రీడలతో మానసికోల్లాసమే కాకుండా శారీరకదృఢత్వం, ఆత్మవిశ్వాసం పెరుగుతుందని బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు లింగాల శ్రీనివాస్ తెలిపారు.శనివారం మండల కేంద్రంలోని మినీ స్టేడియంలో బెజ్జంకి ప్రీమియం లీగ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న టెన్నిస్ బాల్ క్రికెట్ పోటీలను శ్రీనివాస్ ప్రారంభించారు.టోర్నమెంట్ నిర్వాహకులు బోనగిరి అరవింద్,శ్రావణ్,సుమంత్, మనోజ్,బాబు,జేరుపోతుల సునీల్,లింగాల శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ సంఘం పట్టణ అధ్యక్షుడిగా రాజ్ కుమార్



బెజ్జంకి ,సూర్యన్యూస్: అంబేద్కర్ యువజన సంఘం పట్టణ అధ్యక్షుడిగా మండల కేంద్రానికి చెందిన బోనగిరి రాజ్ కుమార్,ఉపాధ్యక్షుడిగా మంకాలి శివరాజ్,ప్రధాన కార్యదర్శిగా బోనగిరి రాజయ్య, సహాయ కార్యదర్శిగా రూపేష్, కోశాధికారిగా లింగాల శంకర్ తదితరులను ఎన్నుకున్నట్లు జిల్లా అంబేద్కర్ యువజన సంఘం ఉపాధ్యక్షుడు తాడిచెట్టి భూమయ్య శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.



### ఫిలింనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో రూ.4లక్షల విలువైన

## కొకైన్‌ను పట్టుకున్న హెచ్‌ఎన్‌ఈడబ్ల్యు -ఫిలింనగర్ పోలీసులు




సిటీబ్యూరో,మేజర్‌న్యూస్‌: హైదరాబాద్ నార్కొటిక్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ వింగ్,ఫిలింనగర్ పోలీసులు సంయుక్తంగా నైజీరియన్‌కు చెందిన డ్రగ్స్ సరఫరాదారుడిని అరెస్టుచేసి,అతనివద్దనుంచి సుమారు రూ.6,70,000ల విలువైన కొకైన్,నగదును స్వాధీనం చేసుకున్నట్లు డి.సి.పి. ఆర్.రాశ్మి పెరుమల్ తెలిపారు. ఈ కేసుకు సంబంధించిన పూర్తి వివరాలను ఆమె తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వెల్లడించారు. ..... నైజిరీయన్ దేశానికి చెందిన ఓకారో కాస్‌మోస్ రాంసే (38),తాత్కలికంగా షేక్‌పేట్‌లో నివసిస్తున్నాడు. నిందితుడు 2014లో నైజిరీయా దేశంనుంచి న్యూఢిల్లీకి చేరుకున్నాడని, వ్యాపారం నిమిత్తం ఇతను హైదరాబాద్‌కు వచ్చినట్లు ఆమె తెలిపారు. ఇతను ఇటీవల తిరుపూర్,తమిళనాడులో బట్టల వ్యాపారంను నైజీరియా దేశానికి ఏగుమతి వ్యాపారంచేస్తూ,2016లో గోల్కొండ పోలీస్ స్టేషన్ పరిధిలో ఇతనితోపాటు మరో నిందితుడు అబ్రహం జాకబ్ యుకోహానుకూడ అరెస్టు కావడం జరిగిందన్నారు. జైలు శిక్షా అనంతరం జైలునుంచి విడుదల అయిన తర్వాత నైజిరియా దేశంనుంచి కొకైన్ డ్రగ్స్‌ను బెంగుళూర్‌నుంచి హైదరాబాద్ నగరానికి కొకైన్‌ను సరఫరా చేసేవాడని ఆమె పేర్కొన్నారు. 2018లో తిరిగి ఇతన్ని గోల్కొండ ఏక్సైజ్ పోలీసులు కొకైన్‌ను సరఫరా చేస్తుండగా అతన్ని పట్టుకుని అరెస్టు చేయడం జరిగిందని ఆమె తెలిపారు. తమ పోలీసులకు అందింన విశ్వాసనీయమైన సమాచారం మేరకు నిందితుడిని అరెస్టు చేసి,అతనివద్దనుంచి సుమారు ఏడు లక్షల విలువైన కొకైన్,సెల్ ఫోన్లు,ఇతర వస్తువులను స్వాధీనం చేసుకోవడం జరిగిందని ఆమె తెలిపారు. ఈ దాడి కేసులో ఇన్‌స్పెక్టర్ కె. శ్రీనివాస్,జి.ఎస్. డేనియల్, ఎస్.ఐ. వెంకట రాములు, ఫిలింనగర్ ఇన్‌స్పెక్టర్ ఎం. శ్రీనివాస్,పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## మర్డర్ కేసును ఛేధించిన టాస్క్‌ఫోర్స్ పోలీసులు.....ఐదుగురి నిందితుల అరెస్టు



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్‌: హత్య కేసును టాస్క్‌ఫోర్స్ పోలీసులు ఛేధించి,ఈ కేసుతో సంబంధం ఉన్న ఐదుగురు నిందితులను అరెస్టుచేసి,వారివద్దనుంచి కంట్రీ మేడ్ పిస్టోల్, ఐదు రౌండ్లు,నాలుగు పెద్ద కత్తులను స్వాధీనం చేసుకున్నట్లు టాస్క్‌ఫోర్స్ డి.సి.పి. రాశ్మి పెరుమల్ తెలిపారు. రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్ రౌడీషీటర్ షేఖ్ ఇర్ఫాన్ అహ్మద్ (27),కాళి మందిర్‌లోని పీరం చెరువుకు చెందిన రౌడీషీటర్ మహ్మద్ ఆరిఫ్ (27),బాలాపూర్‌లోని మహ్మద్ నగర్‌కు చెందిన మాదన్నపేట్ రౌడీషీటర్ మహ్మద్ అక్బర్ పాష (28),డబీర్‌పురా దర్వాజాకు చెందిన మీర్‌చౌక్ పోలీస్ స్టేషన్ రౌడీషీటర్ సయ్యద్ అబ్దుల్ రహీమ్ కైజర్ యాఖుబీ (23),లంగర్‌హౌజ్‌లోని బాగ్దాద్ కాలనీకి చెందిన లంగర్‌హౌజ్ రౌడీషీటర్ షేక్ ఇస్మాయిల్ (27)లమీద పలు పోలీస్ స్టేషన్లలో క్రిమినల్ కేసులు ఉన్నాయని,వీరి తప్పించుకుని తిరుగుతున్నట్లు,వీరిమీద నాన్ బెయిబుల్ వారంట్లు ఉన్నట్లు ఆమె తెలిపారు. సౌత్ వెస్ట్ టాస్క్‌ఫోర్స్ టీమ్ షేఖ్ ఇస్మాయిల్ ఆదిల్ పేరుగాంచిన క్రిమినల్ రౌడీషీటర్‌అని, ఇతనిమీద 16 మర్డర్ కేసులు, చోరీ కేసులుకూడా గ్రేటర్ హైదరాబాద్‌లోని మూడు పోలీస్ కమీషరేట్ల పరిధిలోని పోలీస్ స్టేషన్లలో క్రిమినల్ కేసులు ఉన్నాయని ఆమె పేర్కొన్నారు. తమ పోలీసులకు అందిన విశ్వాసనీయమైన సమాచారం మేరకు తమ పోలీసులు తప్పించుకుని తిరుగుతున్న రౌడీషీటర్లను అదుపులోకి తీసుకుని రిమాండ్‌కు తరలించినట్లు డి.సి.పి. రాశ్మి పెరుమల్ తెలిపారు.

# గొర్రెల పథకం కుంభకోణంపై సమగ్ర దర్యాప్తు జరపాలి

### - దోషులను కఠినంగా శిక్షించాలి - సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎన్. బాలమల్లేష్.

హైదరాబాద్, మేజర్ న్యూస్ : గొర్రెల పథకం కుంభకోణంపై కాంగ్రెస్ ప్రభుత్వం సమగ్ర దర్యాప్తు జరిపి దోషులను కఠినంగా శిక్షించి లబ్ధిదారులను ఆదుకోవాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎన్ బాల మల్లేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గతంలో టిఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో గొర్రెల పంపిణీ పథకం పెద్ద ఎత్తున చేపట్టిందని, అయితే ఈ పథకం అమల్లో నిధులు దారి మళ్ళించడంతో అసలు గొర్రెల విక్రయించిన రైతులకు డబ్బులు ఇవ్వకుండా అధికారులు కాంట్రాక్టర్లు కుమ్మక్కై ఆర్థిక కుంభకోణానికి తెరలేపారని పేర్కొన్నారు. రంగారెడ్డి జిల్లా మంచాల ప్రాంత లబ్ధిదారులకు గొర్రెల పంపిణీ చేసేందుకు ఆంధ్రప్రదేశ్ లని పల్నాడు జిల్లా అంగలూరు కు చెందిన 18 మంది గొర్రెల సరఫరాదారులను అంగలూరు కు చెందిన 18 మంది గొర్రెల సరఫరాదారులను సంప్రదించి పశు వైద్య శాఖ అధికారులు కాంట్రాక్టర్లు కుమ్మక్కై ఒక్క యూనిట్కు 1.58 లక్షల చొప్పున కొనుగోలు చేసి అయితే ఇందుకు సంబంధించిన డబ్బులు విక్రయించిన రైతుకు ఇవ్వకుండా అధికారులు కాంట్రాక్టర్లు కుమ్మక్కై కుంభకోణాలకు పాల్పడ్డారు. మొత్తం 2.10 కోట్లు గొర్రెల సరఫరా రైతుల పేరిట కాకుండా బినామీల పేరు మీద చెక్కులు మంజూరు చేసి ఆ సొమ్మును కాజేశారని పేర్కొన్నారు. ఇది ఒక ప్రాంతం కాకుండా తెలంగాణ రాష్ట్రంలో అనేక జిల్లాలలో గొర్రెల కాపరులతో డీడీలు కట్టించుకుని వారికి గొర్రెలు అందజేయకుండా అనేక అక్రమాలకు పాల్పడినారు. ఈ మొత్తం వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపి దోషులను కఠినంగా శిక్షించాలి. డీడీలు కట్టిన గొర్రెల కాపరులకు గొర్రెలు అందజేయాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎన్ బాల మల్లేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.



## చాంద్రాయణ్‌గుట్ట నియోజకవర్గం అసెంబ్లీ కౌంటింగ్‌కు అన్ని ఏర్పాట్లు-కె. మహిపాల్-బి. సంధ్య



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్‌: మే,13వ తేదిన జరిగిన హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంలోని చాంద్రాయణ్‌గుట్ట అసెంబ్లీ సెగ్మెంట్‌లో ఏన్నికల కౌంటింగ్‌కు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు నియోజకవర్గం ఏన్నికల ఏ.ఆర్.ఓ. కె. మహిపాల్, నియోజకవర్గం ఏన్నికల స్పెషల్ ఆఫీసర్,బల్దియా జాయింట్ కమీషనర్ బి. సంధ్యలు తెలిపారు. శనివారం నిజాం కాలేజీలోని ఏన్నికల కౌంటింగ్ స్ట్రాంగ్ రూమ్‌లోగల కార్యాలయంలో వారు "మేజర్‌న్యూస్"కు ఏన్నికల కౌంటింగ్‌కు సంబంధించిన పూర్తి వివరాలు వెల్లడించారు. చాంద్రాయణ్‌గుట్ట అసెంబ్లీ నియోజకవర్గంలో ఏన్నికల్లో పోలైన ఓట్లను లేక్కించడానికి 14 టెబుళ్ళను,22 రౌండ్లు ఉంటాయని,ప్రతి రౌండ్‌కు 14 పోలింగ్ స్టేషన్లకు సంబంధించిన ఓట్లను లేక్కించడం జరుగుతుందన్నారు. ఏన్నికల కౌంటింగ్‌లో కూర్చొనే అభ్యర్థుల ఏజెంట్లకు గుర్తింపు కార్డులను జారీ చేస్తున్నట్లు వారు పేర్కొన్నారు. అందుకుగాను తాము ప్రత్యేకంగా ఏవరైతే కౌంటింగ్ కేంద్రంలో కూర్చొనే ఏజంట్లకు సంబంధించిన పూర్తి వివరాలు,వారిమీద గతంలో ఏదైనా నేర చరిత్ర ఉందా! లేదా ! తెలుసుకునేందుకు స్థానికంగానున్న పోలీసు స్టేషన్‌నుంచి పూర్తి విచారణ జరిపించిన తర్వాతనే,వారినుంచి పూర్తి నివేదికను స్వీకరించిన తర్వాతనే ఏజంట్లకు తగిన గుర్తింపు కార్డును జారీ చేస్తున్నట్లు వారు తెలిపారు. ఏన్నికల కౌంటింగ్ ప్రక్రియ ఈనెల 4వ తేదిన ఉదయం 8.00 గంటలనుంచి ప్రారంభం అవుతుందని, ఓట్ల లేక్కింపు మధ్యాహ్నం కల్లా పూర్తి అవుతుందన్నారు. చాంద్రాయణ్‌గుట్ట నియోజకవర్గంలో 305 బూత్‌లు ఉన్నాయని, ఈ ఏన్నికల్లో మొత్తం 1,71,826 ఓట్లు పోలైనట్లు,ఏన్నికల కౌంటింగ్ ప్రక్రియ ప్రశాంత వాతావరణంలో ముగిసేవిధంగా అన్ని పార్టీల అభ్యర్థులు, ఇండిపెండెంట్ల అభ్యర్థులు పూర్తిగా సహకరించాలని వారు కోరారు.

## శ్రీ హనుమాన్ భక్తమండలి ఆధ్వర్యంలో ఘనంగా జయంతి వేడుకలు



జీడిమెట్ల మేజర్ న్యూస్ : 132 జీడిమెట్ల డివిజన్ పరిధిలోని కుత్బుల్లాపూర్ గ్రామంలో శ్రీ వేణు గోపాలస్వామి ఆలయంలో శనివారం శ్రీ హనుమాన్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. శ్రీ హనుమాన్ భక్తమండలి వారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ జయంతి ఉత్సవాలకు, వారి యొక్క ఆహ్వానం మేరకు ముఖ్య అతిథిగా రంగారెడ్డి జిల్లా మాజీ డిసిసి అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కె.యం.ప్రతాప్ విచ్చేసి ఆంజనేయ స్వామివారిని దర్శించుకుని, స్వామికి ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతాప్ మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలకు హనుమాన్ జయంతి శుభాకాంక్షలను తెలియచేశారు. శ్రీ ఆంజనేయ స్వామి ప్రజలందరికీ శక్తిని, ధైర్యాన్ని ప్రసాదించాలని కోరుకున్నానన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ హనుమాన్ భక్తమండలి కార్యవర్గ సభ్యులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

### లోక్‌సభ ఏన్నికల కౌంటింగ్ రోజున గోల్కొండ డివిజన్‌లో భారీ పోలీసు బందోబస్తు- గోల్కొండ ఏ.సి.పి. మహ్మద్ ఫయాజ్




సిటీబ్యూరో,మేజర్‌న్యూస్‌: జూన్,4వ తేదిన జరిగే లోక్‌సభ ఏన్నికల కౌంటింగ్‌ను పురస్కరించుకుని గోల్కొండ డివిజన్ పరిధిలోని ప్రాంతాల్లో ఏలాంటి సంఘటనలు చోటుచేసుకోకుండా ఉండేందుకుగాను,ముందు జాగ్రత్తగా పోలీసు బందోబస్తును ఏర్పాటు చేశబూమని గోల్కొండ డివిజన్ ఏ.సి.పి. మహ్మద్ ఫయాజ్ తెలిపారు. ఏన్నికల ఫలితాల సమయంలో ఏ పార్టీకి చెందిన వారైన,శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే,ఊరుకు నేదిలేదని,ఆలాంటివారిమీద కఠినంగా వ్యవహారిస్తామని ఆయన హెచ్చరించారు. సమస్యాత్మక ప్రాంతాలమీద తమ పోలీసులు గట్టి నిఘాను ఉంచినట్లు, అన్ని పార్టీల నేతలు,బస్తీ సంఘాల నేతలు,ప్రజలందరు,విధి నిర్వహణలనున్న తమ పోలీసులకు పూర్తిగా సహకరించాలన్నారు.

## ఆసిఫ్‌నగర్ మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ కిష్టయ్యకు పదవీ విరమణ సన్మాన కార్యక్రమం



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్‌: గత కొన్ని ఏళ్లుగా ఆసిఫ్‌నగర్ మండల కార్యాలయంలో రెవెన్యూ ఇన్‌స్పెక్టర్‌గా విధులు నిర్వహించిన కిష్టయ్య శుక్రవారం పదవీ విరమణ చేశారు. ఈ సందర్భంగా మండల కార్యాలయంలో కార్యాలయ అధికార,సిబ్బందికల్సి పదవీ విరమణ చేసిన కిష్టయ్యకు ప్రత్యేకంగా శాలువాకప్పి ఘనంగా సత్కరించి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా మండల తహసిల్దార్ సిరిప్రగడ జ్యోతి,డిప్యూటీ తహసిల్దార్ గంగా ప్రసాద్ ప్రత్యేకంగా కిష్టయ్యను సత్కరించి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల సిబ్బంది పాల్గొన్నారు.



# క్యాన్సర్ రోగులు సానుకూల దృక్పథంతో ఉండాలి

- అపోలో క్యాన్సర్ హాస్పిటల్ డైరెక్టర్ విజయ్ ఆనంద్ రెడ్డి -అపోలోలో ప్రపంచ క్యాన్సర్ సర్వైవర్స్ డే - క్యాన్సర్‌పై విజయం సాధించిన వారికి సత్కారం







హైదరాబాద్, మేజర్ న్యూస్ : క్యాన్సర్ రోగులు సానుకూల దృక్పథంతో ఉండాలని అపోలో క్యాన్సర్ హాస్పిటల్ డైరెక్టర్ డాక్టర్ విజయ్ ఆనంద్ రెడ్డి తెలిపారు. అపోలో క్యాన్సర్ సెంటర్స్ (హైదరాబాద్), క్యూర్ ఫౌండేషన్ ఇండియా ఆధ్వర్యంలో జూబ్లీహిల్స్‌లోని అపోలో క్యాన్సర్ సెంటర్స్‌లో ప్రపంచ క్యాన్సర్ సర్వైవర్స్ డే నిర్వహించారు. ఆసుపత్రి లాబీలో కేర్‌టేకర్‌లు, క్యాన్సర్ నుంచి బయటపడిన వారు 'విక్టరీ బెల్' ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్యాన్సర్ రోగులతో నా ప్రయాణంలో ఎంతో మందిని చూశానన్నారు. వాళ్లకు ధైర్యమే కొండంత అండ అన్నారు. ఇది నేను ప్రత్యక్షంగా చూశానన్నారు. ధైర్యమే ముందుకు నడిపిస్తుందని తెలిపారు.

ఈ సందర్భంగా అపోలో హాస్పిటల్ గ్రూప్ జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ సంగీత రెడ్డి మాట్లాడుతూ ఈ కార్యక్రమం మానవ చైతన్యానికి నిదర్శనమన్నారు. క్యాన్సర్‌తో జీవనం సాగిస్తున్న వారిన అభినందించడం, గౌరవించడం, మద్దతు ఇవ్వడం దీని లక్ష్యమన్నారు. ఇది చికిత్సలో ఉన్న వారికి కూడా స్ఫూర్తినిస్తుందన్నారు. విక్టరీ బెల్ నమ్మకం, విజయానికి చిహ్నంగా నిలబడుతుందన్నారు. క్యాన్సర్‌ను అధిగమించవచ్చని ఇది గుర్తు చేస్తుందన్నారు. సంరక్షకులు, రోగులు అందరికి వందనాలు తెలియజేస్తున్నామని చెప్పారు. క్యాన్సర్‌తో పోరాడడంలో మీ ధైర్యసాహసాలు ఎందరికో స్ఫూర్తిని ఇస్తూ ఉంటాయన్నారు. ఈ సందర్భంగా క్యాన్సర్‌పై ధైర్యంగా పోరాడినందుకు, చికిత్స పొందుతున్న క్యాన్సర్ రోగులకు స్ఫూర్తిని నింపేందుకు.. క్యాన్సర్‌పై విజయం సాధించిన వారిని సత్కరించారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన వారందరికి బహుమతులు అందజేశారు. క్యూర్ ఫౌండేషన్ గురించి క్యూర్ ఫౌండేషన్ క్యాన్సర్ నివారణ, ముందస్తుగా గుర్తించడం, ఉచిత/సబ్సిడీతో కూడిన క్యాన్సర్ చికిత్స, పునరావాసం వంటి వాటిపై ప్రత్యేకించి అవసరమైన వారికి స్పృహను కలిగించడానికి ఒక స్ఫూర్తిదాయకమైన సంస్థ. సమాజ ప్రయోజనం కోసం అవగాహనను వ్యాప్తి చేస్తుంది. ఫౌండేషన్ ఇప్పటివరకు అనేక మంది రోగులకు, ముఖ్యంగా పిల్లలకు నాణ్యమైన క్యాన్సర్ చికిత్సను అందుబాటులోకి తెచ్చింది. అనేక పునరావాసం, పరిశోధన, విద్యా కార్యక్రమాలలో నిమగ్నమై ఉంది. అపోలో క్యాన్సర్ సెంటర్స్, హైదరాబాద్ గురించి అపోలో క్యాన్సర్ సెంటర్, హైదరాబాద్ దేశంలోనే మొట్టమొదటి సూపర్ స్పెషాలిటీ క్యాన్సర్ ఆసుపత్రి. ఇది ఎక్సలెన్స్ అనే నాలుగు స్తంభాల హాల్‌మార్క్ చుట్టూ తిరుగుతుంది. క్లినికల్ ఎక్సలెన్స్ ప్రపంచంలోని అత్యుత్తమమైన వాటితో బెంచ్‌మార్క్ ఫలితాలను అందిస్తుంది. లేటెస్ట్ టెక్నాలజీ, టోమోథెరపీ, ట్రూబీమ్, నోవాలిస్ టీఎక్స్, పెట్-సీటీ స్కాన్, వేరియన్ బ్రాచిథెరపీ, రోబోటిక్ సర్జరీ, బోన్ మ్యారో ట్రాన్స్‌ప్లాంట్ యూనిట్ మొదలైనవి. ఆంకాలజిస్టులు అన్ని సమయాలలో అత్యున్నత ప్రమాణాలతో సంరక్షణను అందించడంలో సహాయపడతాయి. టెండర్ లవింగ్ కేర్, సంరక్షణ నాణ్యత గణనీయంగా మెరుగుపడుతుంది. అపోలో కుటుంబం 'టెండర్ లవింగ్ కేర్'ని తన సార్వత్రిక మంత్రంగా మార్చుకుంది. సరసమైన ఖర్చుతో రోగికి సంతృప్తిని అందించే ప్రత్యేకమైన 'అపోలో వే'తో తక్కువ ఖర్చుతో కూడిన సంరక్షణ అందించబడుతుంది. హైదరాబాద్‌లోని అపోలో క్యాన్సర్ హాస్పిటల్స్‌లో క్యాన్సర్‌లను నయం చేస్తున్నారు.



కాప్రా, మేజర్ న్యూస్.. హనుమాన్ జయంతి సందర్భంగా మీర్పేట్ హెచ్ బీ కాలనీ డివిజన్ ఇందిరానగర్ కాలనీలోని ఆంజనేయ స్వామి ఆలయాన్ని శని వారం కాలనీ పెద్దలతో కలిసి కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్ మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్ రెడ్డి.లు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయం కమిటీ సభ్యులు వారిని శాలువతో సన్మానించారు.

## ఆల్వాల్ సర్కిల్‌లో అత్యవసర మరమ్మతుల వాహనాలను ప్రారంభించిన డిసి



ఆల్వాలమేజర్ న్యూస్ : ఆల్వాల్ సర్కిల్ 27, పరిధిలో అత్వసరా మారమ్మతుల నిమిత్తం వాహనాలను ఆల్వాల్ ఉప కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, ప్రారంభించారు. రానున్న వర్షాకాలంలోసిబ్బంది అప్రమత్తం గా ఉంది ఎలాంటి పరిస్తుతులనైనా ఎదురుకునేనుకు అత్యవర మారమ్మత్తుల విభాగం సిబ్బందికి అవసరమగు వాహనాలను శనివారం వారికి అందించారు. ఐ కార్యక్రమంలో డి. ఐ. లు రంజిత్ రెడ్డి, కార్తిక్, ఏ. ఈ., లు లక్ష్మి, రావాలి, అరుణ్, మున్సిపల్ అధికారి లాలిష్, సిబ్బంది, విజయం, రామారావు తదితరులు పాల్గొన్నారు.

## నాలుగు డిఎ / డిఆర్‌లు ఏమయ్యాయి?

హైదరాబాద్, మేజర్‌న్యూస్: " పెన్షనర్‌లకు, ఉద్యోగులకు బకాయిపడ్డ డిఆర్ / డిఎలు అన్నీ వెంటనే విడుదల చేస్తామని కాంగ్రెస్ పార్టీ తన ఎన్నికల ప్రణాళికలో వాగ్దానం చేసి, ఎన్నికలలో గెలిచి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పాటు చేసి ఆరు నెలలు కావస్తున్నా ఇంత వరకు డిఎల మాటెత్తకపోవడం శోచనీయ"మని రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల జెఎసి చైర్మన్ కె. లక్ష్మయ్య ఒక పత్రికా ప్రకటనలో తన ఆవేదన వ్యక్తం చేశారు. పెన్షనర్ల జేఎసి కార్యాలయంలో శనివారం జరిగిన కోర్ కమిటీ సమావేశంలో పెరుగతున్న ద్రవ్యోల్బణం మూలంగా ఆకాశాన్నంటుతున్న ధరలతో పెన్షనర్ల జీవన స్థితిగతులు దినదినం దిగజారిపోతుండటం పట్ల సభ్యులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. జీవితం చరమాంకంలో బతుకు కొనసాగిస్తున్న పెన్షనర్లను ఆర్థిక ఇబ్బందులకు గురి చేయడం సరికాదన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం కొలువుదీరిన తర్వాత ఒక విడత డిఆర్ విడుదల చేసిన కేంద్ర ప్రభుత్వం మరో విడత జులైలో విడుదల చెయ్యడానికి సిద్ధంగా ఉందని, దీంతో పెన్షనర్లు ఐదు (5) డిఆర్ విడతల కోసం ఎదురు చూడాల్సిన పరిస్థితి ఎదురవుతుందని, అది అవాంఛనీయమని ఆ ప్రకటనలో పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా, ఎన్నికల ప్రవర్తనా నియమావళి ముగిసిన వెంటనే నాలుగు (4) విడతల డిఆర్‌ను విడుదల చేసేలా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి విజ్ఞప్తి చేస్తూ ఈ కోర్ కమిటీ సమావేశంలో ఈ క్రింద పేర్కొన్న సభ్యులు పాల్గొన్నారు. ఎమ్. సూర్యనారాయణ–కోచైర్మన్, ఎ. రాజేంద్రబాబు–కోచైర్మన్ ఏ.పల్లయ్య వైస్ చైర్మన్ ఎమ్‌వి నర్సింగరావు, డిప్యూటీ జనరల్ ఎమ్.ఎ బారి పబ్లిసిటీ సెక్రెటరీ తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

## ఇనుగుర్తి 'గజల్ పారడైజ్' పుస్తకావిష్కరణ

ముషీరాబాద్,మేజర్‌న్యూస్ ః ఇనుగుర్తి లక్ష్మణాచారి రాసిన వ్యాస సంపుటి గజల్ పారడైజ్ ఆవిష్కరణసభ తెలంగాణసాహితీ ఆధ్వర్యంలో సుందరయ్య విజ్ఞాన కేంద్రం బాగ్‌లింగంపల్లిలో జరిగింది. ప్రముఖ కవి డా.ఏనుగు నరసింహారెడ్డి పుస్తకాన్ని ఆవిష్కరించారు. కవి డా.బి.బాలకృష్ణ, అనంతోజ్ మోహన్‌కృష్ణ(జోష్), కే.ఆనందాచారి(తెలంగాణసాహితీ).పోతగాని సత్యనారాయణ, తెల్లాకుల కోటేశ్వరరావు, డా.తిరునగరి శరత్ చంద్ర,కనపర్తి శ్రీదేవి,సయ్యద్ ముజాహిద్ అలీ, ఇనుగర్తి భాగ్యలక్ష్మి,కుసుంబ నిత్య, ఆదిమల్ల జాహ్నవిలు పాల్గొన్నారు.



బి.ఆర్.ఎస్.పార్టీ అధ్వర్యంలో గన్ పార్క్ అమరవీరుల స్థూపం నుండి ట్యాంక్ బండ్ వద్ద గల అమర జ్యోతి వరకు క్యాండిల్ ర్యాలీ కార్యక్రమంలో బాగంగా శనివారం ఎల్.బి.నగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి ఆధ్వర్యంలో ఆయన కార్యాలయం నుంచి భారీ ఎత్తున బయలుదేరిన బీఆర్ఎస్ శ్రేణులు కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్

## ఘనంగా ముగిసిన హనుమాన్ జయంతి వేడుకలు



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : తిరుమల తిరుపతి దేవస్థానం, హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఆధ్వర్యంలో హనుమజ్జయంతి ఉత్సవ కార్యక్రమాలు హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాలలోని ఎంపిక చేసిన ఆలయాలలో ఘనంగా జరిగాయి. స్వామివారికి పంచామృత స్నానం, ఫల, పత్ర, పుష్పాలంకరణ ,నూతన వస్త్రాలంకరణ ,పుష్పాలంకరణ ఆకు పూజ ,కంకణ ధారణ, తీర్థప్రసాదాల వితరణ, వేద నిర్వచనము, శ్రీ హనుమాన్ చాలీసా పారాయణము, భజన కార్యక్రమాలను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈమేరకు భక్తులు అత్యంత భక్తి శ్రద్ధలతో హనుమాన్ జయంతి ప్రత్యేక పూజా కార్యక్రమాలలో పాల్గొని జైశ్రీరామ్... జై హనుమాన్... జై జై హనుమాన్ ... నామాలతో ఆయా ఆలయ ప్రాంగణాలు భక్తి పారవశంతో స్వామివారి నామస్మరణతో మార్మోగడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీలు, ఉత్సవ కమిటీలు, భక్తులు ,అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులయ్యారు.

## బ్యాంక్ ఆఫ్ ఇండియా 666 రోజుల- ఫిక్స్‌డ్ డిపాజిట్ పథకం

बैंक ऑफ़ इंडिया Bank of India BOI

హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: జూన్ 1, నుండి భారతదేశంలోని ప్రముఖ ప్రభుత్వ రంగ బ్యాంకులలో ఒకటైన బ్యాంక్ ఆఫ్ ఇండియా, డిపాజిట్లపై ఆకర్షణీయమైన రాబడిని అందించే "666 రోజుల ఫిక్స్‌డ్ డిపాజిట్"ని ప్రారంభించింది. కస్టమర్‌లు సాధారణ ప్రజలు"666 రోజుల ఫిక్స్‌డ్ డిపాజిట్" తెరవడం ద్వారా ఈ ప్రత్యేకమైన పెట్టుబడి అవకాశాన్ని సద్వినియోగంచేసుకోవచ్చు ,సూపర్ సీనియర్ సిటిజన్‌ల కోసం – 7.95% పి. ఏ సీనియర్ సిటిజన్ కోసం 7.80% పి. ఏ ఇతరులు కోసం 7.30% పి. ఏ 666 రోజుల పాటు (రూ.2.00 కోట్ల కంటే తక్కువ డిపాజిట్ మొత్తానికి), సవరించిన వడ్డీ రేట్లు దేశీయ, ఎన్ ఆర్ ఓ, ఎన్ ఆర్ ఈ రూపాయి టర్మ్ డిపాజిట్లకు వర్తిస్తాయి. ఇవి జూన్ 1 నుండి అమలులోకి వస్తాయి. ఈ పథకం అత్యధిక రాబడిని అందిస్తుంది, ఉన్నతమైన ఆర్థిక ఉత్పత్తులను అందించాలనే బ్యాంక్ నిబద్ధతను బలోపేతం చేస్తుంది. ఈ "666 రోజులు – ఫిక్స్‌డ్ డిపాజిట్ "లో, ఫిక్స్‌డ్ డిపాజిట్ పై లోన్ ముందస్తు విత్‌డ్రా సౌకర్యం అందుబాటులో ఉంది. కస్టమర్‌లు ఏదైనా బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచ్‌ని సందర్శించవచ్చు , బ్యాంక్ ఆఫ్ ఇండియా ఓమ్ని నియో యాప్ ఇంటర్నెట్ బ్యాంకింగ్ ద్వారా 666 రోజుల ఫిక్స్‌డ్ డిపాజిట్ తెరవడానికి ఉపయోగించవచ్చు

## శ్రీసచ్చిదానం కళాపీఠం 'రత్నాకర శర్మ' ఇకలేరు..



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ ః శ్రీసచ్చిదానంద కళాపీఠం వ్యవస్థాపకులు రత్నాకర శర్మ (72)అనారోగ్యంతో శనివారం ఉదయం ఉదయం గం.3.30ని.లకు శివైక్యం చెందారు. గత మూడురోజులుగా అనారోగ్యంతో విద్యానగర్ లోని ఓ హాస్పటల్లో చికిత్సతీసుకున్నారు. శుక్రవారం ఇంటికి వచ్చారు. అంతలోనే అకస్మాత్తుగా శనివారం తుదిశ్వాస విడిచారు రత్నాకరశర్మ. సూర్య దినపత్రిక, విశాలాంధ్ర దినపత్రిక, ఇతర పత్రికల్లో ఎం.రత్నాకర శర్మ కల్చరల్ రిపోర్టర్‌గా నగరంలో సేవలు అందించారు. పలు విద్యాసంస్థల్లో కార్యాలయంలో తమ సేవలు అందించారు. శ్రీసచ్చిదానంద కళాపీఠం ద్వారా చిన్నారుల్లోని కళాప్రతిభను గుర్తించి ప్రోత్సహించారు. కళాపీఠం ద్వారా నగరంలో చిన్నారులచే ఆధ్యాత్మిక, సాంస్కృతిక శోభను కలిగించారు. ఆధ్యాత్మి క గురువు గణపతి సచ్చిదానంద స్వామి బోధనలను రెండు తెలుగు రాష్ట్రాల్లో విస్తృతంగా తీసుకువెళ్ళారు. మైసూరులోని స్వామివారి దత్తపీఠంకు కళాపీఠం చిన్నారులచే కళాప్రదర్శనలు ఇప్పించారు. రెండు రాష్ట్రాల్లో పలు దేవాలయాల్లో కళాపీఠం చిన్నారులు తమ ప్రదర్శనలు ఇచ్చారు. నృత్యసంగీత గురువులు, శిష్యులు ఎందరినో ఆయన తయారు చేసారు. రత్నాకరశర్మ మృతికి కళాసంస్థలు, సాంస్కృతిక ప్రముఖులు సంతాపం తెలిపారు. ఘననివాళులు అర్పించారు. బోయిభీమన్న సాహితీనిధి వ్యవస్థాపకురాలు హైమవతి భీమన్న, రసమయి సంస్థ వ్యవస్థాపకులు డా.ఎంకే రాము దంపతులు, తెలంగాణప్రభుత్వ మాజీ సలహాదారులు రిటైర్డ్ ఐఏఎస్ డా.కే.రమణాచారి, కళాజనార్ధనమూర్తి( త్యాగరాయగానసభ అధ్యక్షులు), డా.మామిడి హరిక్రిష్ణ (తెలంగాణసాంస్కృతిక శాఖ డైరెక్టర్) , పద్మావెంకట్,కే.గిరి, కవి రఘుశ్రీ, లేఖన, శశిబాల, త్యాగరాయగానసభ రవీంద్రభారతి కల్చరల్‌జర్నలిస్టులు ముషీ రాబాద్‌లోని పలు డివిజన్ల రిపోర్టర్లు రత్నాకరశర్మకు ఘననివాళులు అర్పించారు.

# ప్రభుత్వ భూమిని కబ్జా చేసిన వారిపై చర్యలు చేపట్టాలి

## –ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు సంగెం మధు



బెజ్జంకి, సూర్యన్యూస్: మండల కేంద్రంలోని స్థానిక ఎమ్మార్వో కార్యాలయం సమీపంలో ఉన్న 643 సర్వే నంబర్ లో 15 ఎకరాల 9 గుంటల ఉండగా ఇందులో కొంతమేర భూమిలో అక్రమంగా వెంచర్ ఏర్పాటు చేశారని ఏఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు సంగెం మధు ఆరోపించారు. శనివారం స్థానిక ఎమ్మార్వో కార్యాలయం పక్కన ఏర్పాటు చేసినటువంటి వెంచర్ ను సిపిఐ నాయకులతో కలిసి సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 643 సర్వే నంబర్ భూమిలో ప్రభుత్వ సర్వేయర్ తో ఎమ్మార్వో గారు హద్దులు ఏర్పాటు చేసి ఆక్రమణకు గురైన ప్రభుత్వ భూమిని పరిరక్షించాలని ప్రభుత్వ భూమిలో కొంతమేర ఆక్రమించి అక్రమంగా వెంచర్ వేసిన వారిపై వెంటనే చర్యలు చేపట్టాలని సిపిఐ నాయకులు డిమాండ్ చేశారు. సిపిఐ నాయకులు దొంతరవేణి మహేష్,బోనగిరి శ్రావణ్, కల్లూరి బాలమల్లు,రొడ్డ చరణ్ తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోళ్లలో జప్యం చేయొద్దు

## –జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్





మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి ; మెదక్ జిల్లాలో ధాన్యం కొనుగోళ్ళు తుది దశలో ఉన్నాయని మూడు రోజుల్లో జిల్లాలో అన్నీ ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఉన్న ధాన్యాన్ని పూర్తిగా కొనుగోలు పూర్తి చేసి మిల్లులకు తరలించటం జరుగుతుందని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలియజేశారు. ఈరోజు నిజాంపేట మండలంలోని ప్యాక్స్ నిజాంపేట కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు. ప్యాక్స్ సిఈఓ శోభారాణి ని అడిగి వివరాలు తెలుసుకున్నారు.ఈ సీజన్లో నిజాంపేట కోనుగోలు కేంద్రంలో 324 రైతుల నుండి 10786.80 క్వింటళ్ళ ధాన్యం కొనుగోలు చేయటం జరిగినదని

ఈ కొనుగోలు కేంద్రం నందు మిగిలి ఉన్న ధాన్యాన్ని ఈరోజు తో కొనుగోలు పూర్తి చేసి మరియు మిల్లులకు తరలింపు కూడా పూర్తి చేయాలని నిర్వాహకులను ఆదేశించారు.గత యాసంగి సీజన్లో జిల్లాలో ఈరోజు నాటికి 2,18,000.160 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయటం జరిగింది. 410 కొనుగోలు కేంద్రాలలో యాభై ఎనిమిది (58) కొనుగోలు కేంద్రాలలో మాత్రమే ధాన్యం కొనుగోలు పూర్తి చేసారు.ప్రస్తుతం జిల్లాలో మొత్తం 410 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి ఇప్పటివరకు 2,70,120.440 మెట్రిక్ టన్నుల వరిధాన్యం 65,990 రైతుల వద్ద నుండి కొనుగోలు చేసి రూ.490.54 కోట్లు చెల్లించడం జరిగింది. 344 కొనుగోలు కేంద్రాలలో ధాన్యం కొనుగోలు పూర్తి అయ్యిందని తెలిపారు.

జిల్లాలో ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా సాగుతుందని సంతృప్తి వ్యక్తం చేశారు. జిల్లాలో మిగిలి ఉన్న ధాన్యాన్ని కూడా త్వరితగతిన కొనుగోలు పూర్తిచేసి మిల్లులకు తరలించాలని జిల్లా అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర అవతరణ దశాబ్ది వేడుకలకు సర్వం సిద్ధం

రాష్ట్ర అవతరణ వేడుకలకు ముస్తాబైన ఐడిఓసి కార్యాలయం
అతిథుల కొరకు షామియానాలు, కుర్చీలు ఏర్పాటు
పది వసంతాల తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకలకు
జిల్లా కార్యాలయాలు ముస్తాబయ్యాయని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు.

## :జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి : ఎన్నికల కోడ్ అమల్లో ఉన్న నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా అవతరణ దినోత్సవాన్ని నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. అన్ని ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలను విద్యుద్దీపాలతో అలంకరించి ఆదివారం (జూన్ 2) ఉదయం జాతీయ జెండాలను ఆవిష్కరించాలని అన్ని శాఖల అధికారులకు ఆదేశాలు జారీ చేశామన్నారు.కలెక్టర్ కార్యాలయం నందు జిల్లా కలెక్టర్ జాతీయ పతకాన్ని ఆవిష్కరించి ప్రసంగించనున్నారని తెలిపారు.జిల్లా లోని గ్రామపంచాయతీల్లో ప్రత్యేకాధికారుల పాలన సాగుతున్న నేపథ్యంలో అన్ని గ్రామాల్లో వారే జాతీయ జెండాలను ఆవిష్కరించనున్నారు,ఒక్కో ప్రత్యేకాధికారికి రెండు లేదా మూడు పంచాయతీలు ఉంటే వారి స్థానంలో పంచాయతీ కార్యదర్శి జాతీయ పతాకాన్ని ఎగురవేస్తారని ఆయన పేర్కొన్నారు.తెలంగాణ రాష్ట్ర అవతరణ వేడుకలను పురస్కరించుకుని ఐడిఓసి కార్యాలయం త్రివర్ణ శోభితంగా కాంతులీనుతోంది. ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రభుత్వ భవనాలకు విద్యుద్దీప కాంతులతో అమర్చారు. జూన్ 2 వరకు ఈ వెలుగులు కొనసాగనున్నాయి. ఇట్టి వేడుకల్లో అన్ని శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొనాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ఎలాంటి మినహాయింపు లేదని

ఈ విశిష్టమైనటువంటి వేడుకల్లో ప్రతి ఒక్కరు బాధ్యతగా పాల్గొనాలని కలెక్టర్ ఆదేశించారు.

# మురికి కాల్వలో...

# నవజాత మృత శిశువు లభ్యం

## కుడి కుంట కాలువలో శిశువు లభ్యం



జిన్నారం మేజర్ న్యూస్:బొల్లారం మున్సిపల్ లో అప్పుడే పుట్టిన నవజాత మగ మృత శిశువు ను కుడి కుంట మురికి కాలువలో పడేసి మాతృత్వానికి మాయని మచ్చలా గా మారింది.బొల్లారం మున్సిపల్ పరిధిలోని కుడి కుంట మురికి కాలువ లో మగ మృత శిశువు శనివారం సాయంత్రం కుడి కుంట సమీపం లోని వ్యక్తులు చూసి పోలీసులకు సమాచారం అందించారు.పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రి కి తరలించారు.

# రైతులకు అవసరమైన...

## ఎరువులు విత్తనాలు అందుబాటులో ఉండాలి



మొదటిపేజీ తరువాయి...

ఈ వానాకాలం జిల్లా వ్యాప్తంగా 40 వేల ఎకరాల్లో ప్రత్తి పంట సాగయ్యే అవకాశం ఉంది అందుకు అనుగుణంగా జిల్లా వ్యాప్తంగా వివిధ విత్తన డీలర్ల వద్ద అన్ని రకాల కంపెనీలకు చెందినటువంటి వివిధ బ్రాండ్ల ప్రత్తి విత్తనాలు 39 7000 ప్యాకెట్లు అందుబాటులో ఉన్నవి బీటీ 2 హైబ్రిడ్ విత్తనాలన్నీ సుమారుగా ఒకే రకమైన దిగుబడిని పొందే అవకాశం ఉంది దిగుబడి ముఖ్యంగా నేల స్వభావం వాతావరణ పరిస్థితులు పంటలో యాజమాన్య పద్ధతులు చీడపీడల నివారణ ఎరువుల వాడకంపై ఆధారపడి ఉంటుంది కాబట్టి రైతులు కేవలం ఒకే బ్రాండ్ విత్తనాలపై కాకుండా అన్ని రకాల ప్రత్తి విత్తనాలు వారి నేలకు అనుగుణంగా వేసుకున్నట్లయితే మంచి దిగుబడులు సాధించవచ్చు కాబట్టి జిల్లా వ్యాప్తంగా ప్రత్తి విత్తనాల కొరత లేదు. భూమిలో సరైన తేమ శాతం ఉన్నప్పుడు మాత్రమే విత్తనాలు వేయాల్సిందిగా రైతుల్ని కోరడం జరుగుతుంది ఎందుకంటే సరైన తేమ లేనప్పుడు మొలక శాతం తగ్గే అవకాశం ఉంటుంది కాబట్టి ఒకటి రెండు పెద్ద వానలు పడిన తర్వాత మాత్రమే విత్తనాలు విత్తుకోవాలని రైతులకు సూచించడం జరుగుతుంది జిల్లావ్యాప్తంగా వరి. 327113 ఎకరాలు ప్రత్తి మొక్కజొన్న 40619 ఎకరాలు, మొక్కజొన్న 373509 ఎకరాలు మొత్తం కలిపి 373509 సాగయ్యే అవకాశం ఉంది వీటికి సరిపడా ఎరువులు ప్రస్తుతం యూరియా 11328 డి ఏ పి 612 కాంప్లెక్స్ 2874 పొటాష్ 362 సూపర్ ఫాస్పేట్ 241 మెట్రిక్ టన్నుల ఎరువులు అందుబాటులో ఉన్నవి నాణ్యమైన విత్తనాలను అందజేయాలనే ఉద్దేశంతో ఎప్పటికప్పుడు విత్తన డీలర్ల దుకాణాలను వ్యవసాయ శాఖ మరియు పోలీస్ శాఖ కలిపి నిరంతరం తనిఖీలు నిర్వహిస్తూ కల్తీ విత్తనాల నిరోధించడానికి నిరంతరం తనిఖీలు జరుగుతున్నవి రైతులు వ్యవసాయ శాఖ జారీ చేసినటువంటి విత్తన లైసెన్సు కలిగిన దుకాణాల ద్వారా మాత్రమే విత్తనాలను కొనుగోలు చేయాలి తీసుకున్న విత్తనానికి తప్పనిసరిగా బిల్లులను విత్తన ప్యాకెట్లను పంటకాలం అయ్యేవరకు జాగ్రత్తపరచు కోవాలన్నారు.

ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.